విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం 5
శ్రీ సత్యసాయి
సోమవారం 01 డిసెంబర్ 2025

# మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమం

కూడేరు, నవంబర్ 30 (అనంత ప్రభ)

కూడేరు మండలం పి నాగిరెడ్డిపల్లి గ్రామంలో వైస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఉరవకొండనియోజకవర్గం మాజీ శా-సనసభ్యులు రాష్ట్ర పిఎసి మెంబెర్ వై. విశ్వేశ్వరరెడ్డి సూచనలు మేరకు ఇప్పేరు గ్రామ పంచాయతీ నాగిరెడ్డిపల్లి లో బీసీ సెల్ మండల అధ్యక్షులు దామెరళ్ల సుబ్బయ్య అధ్యక్షతన 30-11-2025 మెడికల్ కాలేజీ ప్రవేటికరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం కోటి సంతకాలు మరియు రచ్చ బండ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిలుగా మండల ఎంపీపీ యం.నారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి, మండల యూత్ కన్వీనర్ కేశన్న, ముద్దలాపురం ధనుంజయ మరియు మాజీ మండల కన్వీనర్ కురుబ రామచంద్ర,కమ్మూరు సర్పంచ్ చిన్న రంగారెడ్డి, హాజ-రు అయినారు. నాయకులు మాట్లాడుతూ మెడికల్ కాలేజీ లు ప్రవేటి కరణ కు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం కోటి సంతకాలు గురించి మరియు పార్టీ బలోపేతం భవిష్యత్తు లో పార్టీ విధానాలు ప్రజలకు ఏవిదంగా వివరించాలి.అనే విషయాలు రచ్చ బండ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగింది.

అందరి ఆమోదం తో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గ్రామ పంచాయతీ కమిటీ అధ్యక్షులు : అవుల సూర్యనారాయణ

ప్రధాన కార్యదర్శిలు:
బి. వెంకటేశ్వరరెడ్డి
యం.రమేష్ ,రాము
డి.జయప్ప కార్యదర్శులు యం.సంగప్పడి.వీరభద్రి,ఆర్.ఈశ్వరయ్య
టీ.వాసుదేవరెడ్డి, కమిటీ సభ్యులు:డి.ఈశ్వరయ్య పోబ్బుల



ఓబులేసు,డి.సంగప్ప,డి. వినయ్ బీరే.ఓబుళపతి
యం నాగరాజు అనుబంధ విభాగం అధ్యక్షులు: రైతు విభాగం అధ్యక్షులు:
టీ.హనుమంతరెడ్డి,
ఎస్సీ సెల్ అధ్యక్షులు:
యం శ్రీనాథ్,బీసీ సెల్ అధ్యక్షులు:ఆర్. ఈశ్వరయ్య సోషల్ మీడియా: అధ్యక్షులు
ఆర్. మోహన్,విద్యార్థి విభాగం అధ్యక్షులు:
గురుప్రసాద్,మహిళ విభాగం : యం భారతి వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వీరికి ఎంపీపీ నారాయణ రెడ్డి బైరెడ్డి రామచంద్రారెడ్డి వైస్సార్సీపీ నాయకులు డి సుబ్బయ్య పుల్లన్న జగన్ నాథ రెడ్డి ధనుంజయ అభినందనలు తెలుపుతూ పార్టీ కోసం కృషి చేయాలి అని వివరించారు కొత్తగా ఎన్నుకోబడిన నూతన సభ్యులు అందరుఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి గారికి మరియు యువనేత వై. ప్రణయ్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపినారు. ఈకార్యక్రమంలో కలగల్ల గ్రామ వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఆ ఇద్దరూ మహిళ సర్పంచులు ఆ జిపిల కే.. ఆదర్శం

- పయ్యావుల ఆశీస్సులతో తెదేపా ప్రతిష్టను అగ్రస్థానంలో నిలిపిన ఆ సర్పంచ్లులు
- గట్టి పట్టుదల, సేవ చేయాలనే తపనే, విజయానికి నాంది
- అందరికీ అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో జిపిల అభివృద్ధి

కూడేరు, నవంబర్ 30 (అనంత ప్రభ)

కూడేరు మండలంలో చోళసముద్రం, కూడేరు, ఈ రెండు గ్రామపంచాయతీల లో ఆ మహిళా సర్పంచులే.. ఆ పంచాయతీలలో ప్రజల అందరికీ ఆదర్శం, అయితే స్థానికంగా అన్ని వర్గాల వారికి అతీతంగా అందరిని సోదర, సోదరీ భావంతో కలిసి కలుపుకుపోయే స్వభావం, అందరినీ ఆప్యాయంగా పలకరించి మనస్తత్వం... ఆ మహిళా సర్పంచ్ లే దక్కింది. అయితే వారిలో ఒకరు వడ్డే రమాదేవి అయితే,మరొకరు మీనుగ లలితమ్మ ఈ ఇద్దరు 14 పంచాయతీలు ఉన్న కూడేరు మండలంలో నాడు రాష్ట్రవ్యాప్తంగా వైసిపి గాలి బాగా వేస్తున్న సమయంలో 2019 స్థానిక సంస్థ ఎన్నికలు రానే వచ్చాయి. అప్పట్లో వైసిపి పోటీ చేస్తే మాత్రం 14 సర్పంచ్ స్థానాలు వైసిపి నే గెలుస్తుంది అన్న సమయంలో క్షేత్రస్థాయిలో సర్వే సంస్థలు వివిధ రకాలుగా ప్రజల యొక్క నాడిని గుర్తించడానికి వివిధ రకాల ప్రజా సర్వేలను చేపట్టాయి. అయితే ఆ సర్వేలు మండల వ్యాప్తంగా వైసీపీ నే అన్ని సర్పంచ్ స్థానాలను దక్కించుకుంటుదన్న సర్వేల ప్రచారం జోరుగా సాగుతున్న సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో తెదేపా పోటీ చేయడానికి అభ్యర్థులు వెనుకంజు వేస్తున్న తరుణంలో సర్వే గణంకాలను సైతం పక్కకు పెట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ స్థానాలకు తెదేపా సానుభూతి అభ్యర్థులుగా పోటీలో దిగారు.ఒక ప్రక్కన ప్రజలకు సేవ చేయాలని తపన, మరొక ప్రక్క గట్టి పట్టదల కు తోడు పయ్యావుల ఆశీస్సులు పుష్కలంగా ఉ ండడంతో ఫిబ్రవరి 17 2021 స్థానిక సంస్థ



ఎన్నికల్లో వైసీపీకి పోటీగా మండల వ్యాప్తంగా 14 పంచాయతీలలో తెదేపా అభ్యర్థుల పోటీ చేయగా అందులో చోళసముద్రం గ్రామ పంచాయతీ అభ్యర్థిగా వడ్డే రమాదేవి ఫోటీ చేయగా, కూడేరు గ్రామపంచాయతీలో మీనుగు లలితమ్మ లు గట్టి పోటీ ఇచ్చి ఆయా గ్రామ పంచాయతీల్లో రాజకీయ ఒడిదుడుకులు మధ్య విజయాన్ని సాధించి సర్పంచ్ పదవులను సొంతం (క్రైవసం)చేసుకుని కూడేరు మండల తెదేపా గౌరవ ప్రతిష్టను అగ్రస్థానానికి తీసుకెళ్లారు. కాగా సర్పంచులుగా గెలుపొందిన నాటినుండి నేటి వరకు గ్రామ పంచాయతీల అభివృద్దే లక్ష్యంగా పనిచేయడం మొదలుపెట్టారు. అయితే గెలుపొందిన మొదటి మూడు సంవత్సరాలు పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి గ్రామపంచాయతీలకు ఎటువంటి నిధులను కేటాయించక అభివృద్ధి ఆగిపోతున్న సమయంలో, తమను గెలిపించిన ప్రజల కోసం ఆ రెండు గ్రామ పంచాయతీల అభివృద్దే లక్ష్యంగా తమ సొంత నిధులతోనే వెచ్చించి తనదైన శైలిలో ఆ గ్రామ పంచాయతీలలో ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతు ప్రజలు మన్ననలు పొందుతున్నారు. దాంతో ఆ రెండు గ్రామ పంచాయతీలకు ఆ మహిళా సర్పంచు లే ఆదర్శంగా నిలిచారు

# అగ్రిగోల్డ్ బాధితుల పై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యానికి తగిన మూల్యం చెల్లించక తప్పదు
## సిపిఐ నియోజవర్గ కార్యదర్శి నాగార్జున

రాయదుర్గం, నవంబర్ 30 (అనంత ప్రభ)

అగ్రిగోల్డ్ ఏజెంట్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అనంతపురం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రిస్వామి స్వామీలు మాట్లాడుతూ

గత పది సంవత్సరాల నుండి అగ్రిగోల్డ్ బాధ్యులు ఏజెంట్లు తమ మొర వినిపించుకోండని ప్రభుత్వాలపై ఎన్నిసార్లు విన్నవించిన ప్రభుత్వం జాలి చూపని వైనం ప్రభుత్వాలు మారుతున్నాయి పాలకులు మారుతున్నారు కానీ అగ్రిగోల్డ్ బాధలు మాత్రం పరిష్కారం కాకపోవడం దాంతో విసిగెత్తిన అగ్రిగోల్డ్ ఏజెంట్లు ప్రాంతాలు వదిలి ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోవడం కొంతమంది ముఖం చూపించలేక ఎవరైతే బాధ్యతలు చెప్పలేక ముఖం చాటేసి గ్రామాలు వదిలి భార్య బిడ్డలను వదిలి దూరంగా ఉంటున్నారు గతంలోవైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు మేము అగ్రిగోల్డ్ సమస్యలను తీరుస్తామని అగ్రిగోల్డ్ బాధ్యులను ఏజెంట్లను అందరినీ అందరికీ న్యాయం చేస్తామని చెప్పేసి మాట ఇచ్చి మడమ తిప్పారు.మరి అప్పుడు ప్రతిపక్షంలో అప్పుడు టిడిపి ప్రభుత్వం మేం అధికారంలోకి వస్తే అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని చెప్పారు కానీ అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ కూడా అగ్రిగోల్డ్ బాధితుల గురించి పట్టించుకోని పాపాన పోలే అటు ముఖ్యమంత్రి గారు చంద్రబాబునాయుడు గారు గాని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు కానీఎవరు కూడా ఈ అగ్రిగోల్డ్ బాధితుల గురించి మాట్లాడలేదు కావున




రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఏజెంట్లు అగ్రిగోల్డ్ బాధ్యులు ఆధ్వర్యంలో విజయవాడలో ధర్నా చౌక్ లో మూడో తారీఖున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నాం ఈ కార్యక్రమానికి రాయదుర్గం నియోజకవర్గం నుండి అన్ని మండలాల అగ్రిగోల్డ్ ఏజెంట్లు అన్ని మండలాల బాధ్యులు తరలిరావాలని పిలుపునిస్తున్నాం ఈ కార్యక్రమంలో రాయదుర్గం టౌన్ ఇంచార్జ్ మరెన్న అగ్రిగోల్డ్ బాధితులు రామకృష్ణ మల్లికార్జున నాగేష్ గంగాధర తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ

- పేదల ఆరోగ్యం ప్రధాన ఏజెండా
- 27 మందికి రూ.17.50 లక్షల మంజూరు

అనంత, నవంబర్ 30 (అనంత ప్రభ)

అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం రోజున రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. నియోజకవర్గంలో 27మందికి రూ. 17.50లక్షలు (ఎల్ఓసి తో పాటు) మంజూరు కాగా వారిలో 19మందికి 12లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అనంతపురం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కష్ట కాలంలో తమకు ఇంత పెద్ద ఎత్తున సహాయం చేస్తున్నారని లబ్ధిదారులు ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవానికి వైద్యం అందాలని



ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలను మరింత విస్తృతం చేసేందుకు తాజాగా చర్యలు చేపట్టిందని వివరించారు. మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో పూర్తిచేసి అన్ని వర్గాలకు వైద్యం వైద్య విద్య అందించాలని చూస్తోందన్నారు. కానీ వైసీపీ దీనిపై కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉండగా మెడికల్ కళాశాలలో పూర్తి చేయకుండా ఇప్పుడు ప్రభుత్వానికి అడ్డుపడుతున్నారన్నారు. ప్రజలు ఇలాంటి వాటిని నమ్మబోరని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు

# 5వ వార్షికోత్సవం, సెమీ క్రిస్మస్ వేడుకలలో పాస్టర్లకు నూతన వస్త్రాల పంపిణీ

గుమ్మఘట్ట, నవంబర్ 30 (అనంత ప్రభ)

షాలేము ప్రార్థన మందిరం 5వ వార్షికోత్సవ మరియు సెమీ క్రిస్మస్ వేడుకలు ఆదివారం మండల పరిధిలోని ఎస్ కొత్తపల్లి గ్రామం నందు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య ప్రసంగికులుగా రెవరెండ్ డాక్టర్ ఏసుదాసు విజయవాడ అదేవిధంగా యూనిటెడ్ ఇన్ క్రైస్ట్ విశాఖపట్నం ఎం ప్రసాద్ కుమార్ , తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్నకృష్ణ వార్షికోత్సవానికి మరియు సెమీ క్రిస్మస్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేరి రావడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య ప్రసంగికులైన రెవరెండ్ డాక్టర్ ఏసుదాసు మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామం నందు షాలేము ప్రార్థన మందిరము దాదాపుగా ప్రభువు దర్శన మేరకు ఐదవ సంవత్సరం వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడానికి దేవాది దేవుడు ప్రభువైన ఏసుక్రీస్తు ఎంతో కృప చూపాడు ఏసుక్రీస్తు అందరికీ ప్రభువు నమ్మిన వారికి రక్షణ నమ్మలేని వారికి నిత్య నరకము అంటూ ప్రసంగిస్తూ కార్యక్రమానికి చేరువచ్చిన దాదాపు 30 మంది పాస్టర్లకు మరియు సతీమణులకు నూతన వస్త్రాలను బహుకరించడం జరిగింది అదేవిధంగా ఐదవ వార్షికోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరిగించారు ముఖ్య ప్రసంగికులు అయినా ఏసుదాసు, మరియు ప్రసాద్ కుమార్ ను సాలేము ప్రార్థన మందిరం సంఘ నాయకులు పి జాన్ పాల్ స్థానిక సంఘ కాపరి పి జాన్సన్ చేరి వచ్చిన దైవజనులు అందరూ కలిసి ముఖ్య ప్రసంగికులను సాలువా కప్పి ఘనంగా సన్మానించారు అదేవిధంగా వార్షికోత్సవ మరియు సెమీ క్రిస్మస్ కు చేరువచ్చిన వారిని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బీటిపి చిన్న కృష్ణ మాట్లాడుతూ ఐదు



సంవత్సరాలు దేవుని కాపుదల తోడు భద్రత సాలేము మినిస్ట్రీపై ఉన్నది అని ముందు కూడా దేవుడు నడిపిస్తాడని చేరి వచ్చిన వారందరికీ కూడా మరియు రాష్ట్ర ప్రజలందరికీ కూడా అడ్వాన్స్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గోనభావి పిలిప్పీ సువార్తమ్మ కుటుంబ సభ్యులు గోనభావి మమ్రే ప్రార్థన మందిరం సంఘ పెద్ద తిమోతి తిప్పేస్వామి,ముఖ్య ప్రసంగికులు రెవరెండ్ డాక్టర్ ఏసుదాసు విజయవాడ,యూనిటెడ్ ఇన్ క్రైస్ట్ ఎం ప్రసాద్ కుమార్ విశాఖపట్నం, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బి టి పి చిన్నక్రిష్ణ, రాయదుర్గం నియోజకవర్గం పాస్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ సురేష్,సీనియర్ జర్నలిస్టు ప్రభుదాసు, పాస్టర్లు యాకోబు, మోషే, జేమ్స్,చందు, ఇస్సాకు, రాజు, మత్తయి, వెంకటేష్, మల్లికార్జున,ఐటిడిపి మండల అధ్యక్షులు రవి కుమార్,సంఘం సభ్యులు శివమ్మ,కృపమ్మ,డేవిడ్, నిర్మలమ్మ, తదితరులు పాల్గొన్నారు

# అక్రమ సంపాదన మీకు,- మాకు ప్రజా సంక్షేమ ముఖ్యం
## తెలుగుదేశం యూనిట్ ఇంచార్జి, కందుకూరు బోయ నాగరాజు

అనంతపురం, నవంబర్ 30 (అనంత ప్రభ)

అనంతపురం అర్బన్ మూడవ డివిజన్ తారకరామా నగర్ లో తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ కందుకూరి బోయ నాగరాజు పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పత్రిక సమావేశం తో మాట్లాడుతూ వైసిపి నాయకులు జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మరిది కృష్ణమూర్తిని అక్రమ అరెస్ట్ చేశారంటూ నిర్వహించిన ప్రెస్స్ మీట్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడో డివిజన్లో మీరు చేసిన కబ్జాలు బినామీ పేర్లతో కట్టిస్తున్న బిల్డింగులు అలాగే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దాడి చేసినప్పుడు మాజీ ఎమ్మెల్యే అనంత వెంట్రామిరెడ్డి, మేయర్ వసీం ఏమైనారు ఇలాంటి విధ్వంశాలు సృష్టించిన వ్యక్తిని అరెస్ట్ చేస్తే అక్రమ అరెస్టులు అంటూ ప్రశ్నలు నిర్వహిస్తారా? మేము మీలాగా భూ కబ్జాలు చేయలేదు విధ్వంసాలు సృష్టించలేదు మా దివిజన్ ప్రజల కోసం మేము చట్టంప్రకారం మేము ముందు అడుగువేస్తాము. మీ నాయకులాగా అక్రమాలకు మేము దూరం. కూటమి య-ంమ్. యల్. ఏ. దగ్గుపాటి ప్రకారం మేము అడుగులో అడుగు ముందు ఉంటాము. మా తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యలకు ఏమైనా అవాచీనియా సంఘటనలు జరుగుతే మేము మా కాలనీ ప్రజలు ఒక్క మాటగా వుండీ. మా సమస్యలనుమా అధినాయకులు దగ్గర మా



సమస్యలకు పరిస్కారం చూపతారు,మీలాగా దౌర్జన్యం భూకబ్జా లకు అక్రమాలు మీరు చదివి బడి. మాకు మంచి చేయడం ప్రజల సమస్య లను పరిస్కారం మాకు మా బడి లో నేర్పిన పాఠాలు. మా దివిజన్ కోసం ప్రతి రోజు మా కాలనీ యందు విధి కొళాయిలు, మునిసిపల్ కాలువలు, విధి లైట్స్. కోసం ప్రతి ఇంటి సమస్యలను వారి ఇంటి దగ్గర వారి సమస్యలకు పరిస్కారం చూపడమే మా యమ్. యల్. ఏ. దగ్గుపాటి నేర్పిన పాఠాలు. ప్రజల బాగోగుల కోసం వారి వెంటా ఇప్పుడు ఎప్పుడు వారి వైపే మా మాటా. నడవడిక, అంటూ పత్రిక ముకంగా తెలిపిన తారకరామా తెలుగుదేశం యూనిట్ ఇంచార్జి కందుకూరు బోయ నాగరాజు, శ్రీమతి. కందుకూరు బోయ రాదా, శ్రీమతి. సువర్ణరెడ్డి, డ్వాక్రా మహిళా సంఘం సభ్యులు, మరియు కాలనీ తెలుగు మహిళా సభ్యులు ఈ కార్యక్రమం లో పాలుగోన్నారు

## వేదిక్ మాథ్స్ లో విజన్ విద్యార్థుల సత్తా



యాడికి, నవంబర్ 30 (అనంత ప్రభ)
అనంతపురములో జరిగిన రాయలసీమ జోన్ వేదిక్ మాథ్స్ పోటీల్లో యాడికి మండల కేంద్రానికి చెందిన విజన్ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటి మూడు జోనల్ ర్యాంకులు సాధించారు. మొత్తం 58 పాఠశాలలకు చెందిన 1280 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో విజన్ స్కూల్ నుంచి ముగ్గురు విద్యార్థులు జోనల్ ర్యాంకులను సాధించడం విశేషం. జూనియర్ విభాగంలో చింతా మోక్షిత్ జోనల్ ఫస్ట్ ర్యాంక్ సాధించగా, సీనియర్ విభాగంలో వెలిగండ్ల భవ్యశ్రీ జోనల్ మొదటి ర్యాంక్, పేరం ఉమామహేశ్వరి రెండవ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నారు. ఎంపిక చేసిన ఎనిమిది మంది ప్రతిభావంతులలో ముగ్గురు విజన్ విద్యార్థులే ఉండటం విజన్ పాఠశాలకు గర్వకారణమైంది. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ విశ్వం ఏడుటెక్ సంస్థ ప్రత్యేక బహుమతులు అందించింది. వారికి శిక్షణనందించిన ఉపాధ్యాయుడు అనిల్ ను, ర్యాంకులు సాధించిన విద్యార్థులను విజన్ హైస్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ అభినందించారు. వేదిక్ మాథ్స్‌లో విజన్ విద్యార్థుల ఈ విజయాలు పాఠశాల ప్రతిష్టను మరింత పెంచాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు

## యాడికి మండలంలో ప్రధానమంత్రి అవాస్ యోజన ప్లస్ సర్వే పూర్తి



యాడికి, నవంబర్ 30 (అనంత ప్రభ)
ప్రధానమంత్రి అవాస్ యోజన గ్రామీణ్ పథకం క్రింద ఇంటి కోసం దరఖాస్తు చేసిన లబ్ధిదారులపై క్షేత్రస్థాయిలో చేపట్టిన అవాస్ ప్లస్ సర్వే పూర్తయిందని యాడికి మండల హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ లోకేష్ కుమార్ తెలిపారు. యాడికి మండల వ్యాప్తంగా మొత్తం 1815 మంది లబ్ధిదారుల వివరాలు సేకరించామని, వీరిలో స్థలం కలిగి ఇంటి కోసం దరఖాస్తు చేసినవారు 659 మంది, స్థలం లేకపోయినా ఇంటి కోసం దరఖాస్తు చేసినవారు 1156 మంది ఉన్నారని వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువు మేరకు ఆదివారంతో అవాస్ ప్లస్ సర్వే పూర్తయిందని, అర్హులైన లబ్ధిదారులందరికీ త్వరలో పథకానికి సంబంధించిన తదుపరి సూచనలు అధికారికంగా తెలియజేస్తామని తెలిపారు

## మండల విద్యాధికారి ధనలక్ష్మికి ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు



యాడికి, నవంబర్ 30 (అనంత ప్రభ)
యాడికి మండల విద్యాధికారి 2 శ్రీమతి ధనలక్ష్మి పదవీ విరమణ సందర్భంగా ఆదివారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో మండల ఉపాధ్యాయులు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయం నుండి మేళ తాళాలతో ఎంఈఓ దంపతులను ఎంపీడీవో సమావేశ భవనం వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మండల విద్యాధికారి కాశప్ప మాట్లాడుతూ ధనలక్ష్మి మేడం 41 సంవత్సరాలుగా విద్యా వ్యవస్థలో నిజాయితీ, క్రమశిక్షణతో సేవలు అందించిన ఘనతలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిన్న పెద్దన్న, సీతారామాంజనేయులు, రవీంద్ర, కుళ్లాయప్ప, శైలజ, శశికళ, కేశవనాయుడు, రఘురామయ్య, సర్వేశ్వరరెడ్డి, నబీరసూల్, జయరామిరెడ్డి, షేక్షావలి, శివప్రసాద్, హరికృష్ణ, రంగస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యాడికి లో ఘనంగా శ్రీ దుర్గాభవాని గ్రామోత్సవం



యాడికి, నవంబర్ 30 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని కోన రోడ్‌లోని శ్రీ చౌడేశ్వరి ఆలయం నుండి దుర్గా భవాని మాల ధారణ ధరించిన భక్తులు గ్రామోత్సవము ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీ చౌడేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఏర్పాటుచేసి మండల కేంద్రంలోని పురవీధుల గుండా భజనలు మేళతాళాలతో భవాని మాలదారులతో మరియు స్థానిక భక్తులతో జరిగిన ఈ ఉత్సవం భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలతో పండుగ వాతావరణముగా నిర్వహించారు




## ఘనంగా జెగ్గుల ప్రకాష్ 6వ వర్ధంతి



కూడేరు, నవంబర్ 30 (అనంత ప్రభ)
రాష్ట్ర వీహెచ్పీఎస్ అధికార ప్రతినిధి ఓ. పెద్దన్న కీ. శే. జగ్గుల ప్రకాష్ 6 వ వర్ధంతి ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు జెగ్గుల స్వతంత్ర కుమారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.
పద్మశ్రీ మంద కృష్ణ నాయకత్వంలో అహర్నిశలు శ్రమిస్తూ జాతి ప్రయోజనాలకు కోసం తన పర బేధం లేకుండ కృష్ణ ఉద్యమము యొక్క ప్రతి పిలుపుని విజయ వంతం చేస్తూ నిబద్ధత కలిగిన నాయకుడిగ క్రమశిక్షణ కలిగిన నాయకుడిగ ఎమ్మార్పీఎస్ లో తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకొని జిల్లా అధ్యక్షుడిగా ఎదిగి ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకత్వంలో శ్రమించినటువంటి వ్యక్తి జగ్గుల ప్రకాష్ అని 6వ వర్ధంతి ఈ సందర్భంగా వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ. పెద్దన్న మాట్లడుతు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎమ్మార్పీఎస్ లో పనిచేసిన ముఖ్య నాయకుల జయంతులు వర్ధంతిలు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో
నిర్వహించాలని అందుకోసం పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగ తెలియజేశారు. జగ్గుల ప్రకాష్ తన యొక్క టైలర్ వృత్తిని చేసుకుంటూనే తన కుటుంబాన్ని ఎలాంటి ఓడుదుడుకులకు తావు లేకుండ చూసుకుంటూనే ఎమ్మార్పీఎస్ లో అతి తక్కువ కాలంలో జిల్లా అధ్యక్షులుగా ఎదిగినటువంటి నాయకుడు ప్రకాష్ ని సమాజానికి ఏదో ఒకటి చేయాలనే తపనతో తన వంతు కృషి చేసినటువంటి వ్యక్తి వర్గీకరణ కోసం శ్రమించినటువంటి వ్యక్తి ఈరోజు మన మధ్యన లేనందున వర్గీకరణ అయిన సందర్భంలో ఇలాంటి నాయకులు పడే సంతోషాన్ని చూడలేకపోయా మని బాధాతత్వ హృదయాలతో మన మధ్య లేడని జోహార్లు అర్పించి వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న తో పాటు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు సామ్రాట్ కేబి మధు, ఎం. ఎస్. పి శాంతకుమారి, ఎమ్మార్పీఎస్ పద్మావతి, విహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు జానకి రామయ్య, వీహెచ్పీఎస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు జయమ్మ , ఎం జె ఎఫ్ ఈశ్వరయ్య, మహాజన్ జర్నలిస్ట్ ఫోరం జిల్లా నాయకులు ఎర్రిస్వామి, తదితర నాయకులు మరియు కుటుంబ సభ్యులు ఎంఆర్పిఎస్ విహెచ్పిఎస్, ఎంఎస్పి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొని జగ్గుల ప్రకాష్ కు ఘన నివాళులర్పించారు

## నేరస్తులు, రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో నడుచుకోవాలి



పుట్టపర్తి , నవంబర్ 30 (అనంత ప్రభ)
మహిళలు, బాలికలపై అత్యాచారాలు వేధింపులను పూర్తిస్థాయిలో కట్టడి చేసే దిశగా శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ గారు కఠిన చర్యలు తీసుకుంటున్నారు

మహిళలపై నేరాలకు పాల్పడుతున్న వారిపై దృష్టి సారించారు. పోలీసు స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తూ వారిలో మార్పు తీసుకురావాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు.

అందులో భాగంగా ఈరోజు ఆదివారం జిల్లా వ్యాప్తంగా నేరస్తులు ,
రౌడీషీటర్లకు అన్ని , సర్కిల్ ,పోలీస్ స్టేషన్లలో అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చారు.

జిల్లాలో మైనర్ బాలికలు, మహిళలు పై లైంగిక వేధింపులు, అత్యాచారాలు కిడ్నాప్ లు , హత్యలు , నేరాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు. జిల్లాలో ఈ నేరాలకు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారించి వీటిని అరికట్టే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లే అమ్మాయిల వెంటపడి వేధించడం, వారికి ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించడం, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేరస్తులు రౌడీ
షీటర్లలో మార్పు రావాలని, లేదంటే
నిరంతరం అటువంటి నేరస్తుల కదలికలపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి, రౌడీ షీట్స్ ను ఓపెన్ చేయడంతో పాటు, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు
ఇక నుంచి నేరస్తులు , రౌడీ షీటర్ల సత్ప్రవర్తనతో నడుచుకోవాలని ఎస్పీ గారు హెచ్చరించారు.

జిల్లావ్యాప్తంగా కౌన్సిలింగ్...
జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో, ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న సబ్ డివిజన్లోని అన్ని సర్కిల్ పోలీస్ , పోలీస్ స్టేషన్ల లలో , నేరాలకు పాల్పడిన నేరస్తులతో పాటు రౌడీషీటర్లను పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇకనుండి నేరాలకు స్వస్తి పలకాలని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## సెంబరు 1న కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



పుట్టపర్తి , నవంబర్ 30 (అనంత ప్రభ)
డిసెంబరు 1న సోమవారం ఉదయం శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా meekosam.ap.gov.in లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చున్నారు.

అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. కలెక్టరేట్లో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## రాయదుర్గం లో "కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ "



రాయదుర్గం, నవంబర్ 30 (అనంత ప్రభ)
రాయదుర్గం మండల పరిధిలోని టి. వీరాపురం గ్రామంలో విస్తృత తనిఖీలు
రాయదుర్గం పోలీసుస్టేషన్ల పరిధిలో రికార్డులు సరిగ్గా లేని 25 ద్విచక్ర వాహనాలు సీజ్ చేసి ఇద్దరు మట్కా బీటర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు సమస్యలు సృష్టించినా, ప్రేరేపించినా కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని రాయదుర్గం పట్టణ జయ నాయక్ గ్రామీణ సీఐ వెంకటరమణ సూచించారు శాంతి భద్రతలను పరిరక్షిస్తూ,అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించడమే లక్ష్యంగా ఈ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహించామని వారు తెలిపారు.

## బాలికలు అన్ని రంగాల్లో విజయం సాధించాలి



గార్లదిన్నె, నవంబర్ 30 (అనంత ప్రభ)
బాలికలు అన్ని రంగాల్లో విజయం సాధించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ అరుణకుమారి పిలుపునిచ్చారు. శనివారం మండల గార్లదిన్నెలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలికల రక్షణ, విద్య, చట్టాలు, బాలికలకు ఉన్న అవకాశాలుపై శిక్షణ నిర్వహించారు. ప్రాజెక్టు డైరెక్టర్ అరుణకుమారి మాట్లాడుతూ బాలికలకు భరోసా ఇవ్వగలిగితే వారు ఎంతటి క్లిష్టమైన లక్ష్యాన్నైనా సునాయాసంగా చేరుకోగలరని, జీవితంలో స్థిరపడగలరని అన్నారు. బాలికల్లో ప్రతిభను వెలికి తీయడానికి పాటల పోటీలు, డ్రాయింగ్ వకృత్వ పోటీలు నిర్వహించి, సర్టిఫికెట్లు అందజేస్తున్నామన్నారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ సురేంద్రబాబు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శైలజ, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా సమన్వయకర్త కృష్ణమాచారి, ఎంపీడీఓ యోగానందరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీవాణి, నిర్మల, కేజీబీవీ ఎస్ఓ నాగసత్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు కార్యక్రమం



ఆత్మకూరు, నవంబర్ 30 (అనంతప్రభ)
ఆత్మకూరు మండల పరిధిలోని పంపనవారు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆదివారం రోజున ఆలయ కమిటీ విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పారాభిషేకం, పంచామృతాభిషేకం, అలంకరణ , ఆకు పూజ, మహా నైవేద్యం, మహా మంగళ హారతి, పల్లకి సేవ మరియు కుజ దోష, కాలసర్పదోష, సర్ప దోష నివారణ కొరకు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హోమం నిర్వహించడమైనది. ఈ అభిషేకం , హోమాల యందు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి బి. బాబు తెలియజేశారు.

## సర్వే సిబ్బందికి సౌకర్యాలు



ఉరవకొండ, నవంబర్ 30 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గంలో రీ సర్వే నిమిత్తం విచ్చేసినటువంటి , సర్వేయర్ టీంకు 12 రోజులపాటు వారి వసతి, సౌకర్యాలు, భోజనాలు, ఏర్పాటుచేసినందుకు గాను గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ బోధపాటి గోవిందప్ప గారికి కృతజ్ఞతలు. తెలిపారు. ఈ కార్యక్రమంలో టి యల్ తిప్పయ్యస్వామి, వై. రామకృష్ణ, ఎం. శేఖర్, వసంత రాజ్, మిలటరీ ప్రవీణ్ కుమార్, పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అబాకస్ పోటీనందు అత్యుత్తమ ప్రతిభ కనపరచిన ఎ.యన్.ఆర్.ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థి.




శింగనమల, నవంబర్ 30 (అనంత ప్రభ)
జిల్లా కేంద్రంలోని అనంతపురం నగరం నందు అనంత ఇంగ్లీషు మీడియం విశ్వం ఎడ్యుటెక్ సంస్థ యం.డి,జోనల్ మేనేజర్ శివాంజినేయులు,ట్రైనర్ హెడ్ ఆంజనేయులు, ట్రైనర్ కబీర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అబాకస్ పోటీలు నిర్వహించారు.సీనియర్ లెవల్-3 విభాగము నందు, సీనియర్ లెవెల్ విజువలైజేషన్ విభాగము నందు రెండింటి నందు ఎ.యన్. ఆర్. ఇంగ్లీషు మీడియం స్కూల్ 6వ తరగతి విద్యార్థి యమ్. హర్ష నవనీత్ రెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబరచి,జిల్లా స్థాయి లెవల్లో రెండింటి నందు ఛాంపియన్ షిప్ సాదించాడు. దీంతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లితండ్రులు అభినందించి,సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## పదవి వివరణ సన్మాన సభ



తాడిపత్రి, నవంబర్ 30 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా 1 రోడ్డు శివాలయం వేదిక 30/11/2025 ఉదయం 11 గంటలకు శ్రీ బ్రాహ్మణ కల్ కృష్ణమూర్తి (కిట్టు) 37 సంవత్సరములో 2 నెలలుగా అనంతపురం కార్పొరేషన్ వివిధ హోదాలతో జూనియర్ అసిస్టెంట్ గా పదవి వివరణ చేయ సందర్భంగా శ్రీ బ్రాహ్మణ కల్ కృష్ణమూర్తి ఆయన సతీమణి అనంత కుమారి దంపతులకు సన్మాన కార్యక్రమానికి విచ్చేసిన సమాచార హక్కు జిల్లా అధ్యక్షులు , హొన్నూరప్ప , జిల్లా ఉపాధ్యక్షులు కోటేగంటి నబి రసూల్ , రామలింగయ్య, %జ% హుస్సేన్ పీరా, జాయింట్ సెక్రెటరీ పాముర‌ాయ్ భాను ప్రకాష్, అనంతపురం కార్పొరేషన్ మున్సిపల్ అధికారులు వివిధ హోదాలో ఉన్న అధికారులు నాయకులు,వారి చిన్ననాటి స్నేహితులు బంధుమిత్రులు పాల్గొన్నారు

## మా కపటి గ్రామం పై అధికారులకు ఎందుకు ఇంత నిర్లక్ష్యం



ఆదోని, నవంబర్ 30 (అనంత ప్రభ)
మా కపటి గ్రామాన్ని ఎందుకు ఇంత నిర్లక్ష్యమా అధికారులు
ఆదోని మండలం కపటి గ్రామంలో గత 6 నెలల నుండి బజారు వీధిలైట్లు లేకపోవడం లేదా పనిచేయకపోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రాత్రి సమయంలో రోడ్లు దాటడం కష్టంగా మారింది ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది దీనితో పాటు పాములు పురుగులో వంటి సమస్యలు కూడా ఉన్నాయి ఇది ముఖ్యంగా ఎస్సీ కాలనీలా వంటి ప్రాంతాలలో తీవ్ర ఆందోళన కలిగిస్తుంది ప్రమాదాలు: వీధిలైట్లు లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో ప్రజలు రోడ్లు దాటడానికి భయపడుతున్నారు. ఇదే ప్రమాదంలో దారి తీసే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పరిశుభ్రం మరియు భద్రత: వీధిలైట్లు లేని కారణంగా పాముల పురుగులు వంటివి ఇళ్లలోకి వచ్చే ప్రమాదం ఉంది నివసించే ప్రాంతాలలో భద్రత కూడా రోపేస్తుంది అనుమతి : వీధిలైట్లు లేని ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు పెరిగా అవకాశం ఉందని కొందరు భావిస్తున్నారు ప్రభుత్వం నిర్లక్ష్యం వీధిలైట్లు సమస్యపై ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించడం లేదని కొందరు ఆరోపిస్తున్నారు కపటి గ్రామ ప్రజలు ..







# ఈ లడ్డూ రోజుకోకటి తిన్నారంటే మీ సమస్యలన్నీ దూరం

మహిళలు ఆలివ్ విత్తనాలు ఎందుకు తినాలి?

ఆలివ్ గింజల్లో ఫైబర్, ప్రోటీన్ పుష్కలంగా ఉంటాయి. గ్రెలిన్ అని పిలిచే ఆకలి హార్మోన్లను అణచివేసేందుకు సహాయపడతాయి. సంతృప్తిని కలిగిస్తాయి. ఈ విత్తనఆలా తీసుకోవడం వల్ల జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. జీవక్రియ, మలబద్ధకం సమస్యకి చికిత్సలో సం-యపడతాయి. ఆలివ్ విత్తనాలు తీసుకుంటే మహిళల ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి.

ఆలివ్ లడ్డూలు

మహిళలు ప్రతిరోజు ఒక ఆలివ్ విత్తనాలతో చేసిన లడ్డూ తింటే మంచిది. రక్తహీనత సమస్య నుంచి బయట పడొచ్చు. ఈ లడ్డుని ఇంట్లోనే చాలా సులభంగా తయారు చేసుకోవచ్చు.

కావాల్సిన పదార్థాలు, ఆలివ్ విత్తనాలు- ఒక కప్పు
తురిమిన కొబ్బరి- అరకప్పు, యాలకుల పొడి- అర టీ స్పూన్
బెల్లం పొడి- పావు టీ స్పూన్, బాదం రేకులు- జీడిపప్పు- అర కప్పు

తయారీ విధానం

ఆలివ్ విత్తనాలు నీటిలో బాగా నానబెట్టుకోవాలి. తర్వాత ఒక పాన్ తీసుకుని అందులో నానబెట్టిన ఆలివ్ గింజలు, బెల్లం, కొబ్బరి వేసి బాగా కలపాలి. మీడియం మంట మీద వాటిని ఉడికించుకోవాలి. అందులో తరిగి పెట్టుకన్న జీడిపప్పు, బాదం వేసుకుని కలుపుకోవాలి. చల్లారిన తర్వాత లడ్డూలు మాదిరిగా చిన్న చిన్న ఉండలు చేసుకోవాలి. అంతే చాలా సింపుల్ టేస్టీ గా ఉండే ఆలివ్ విత్తనాల లడ్డూలు రెడీ అయిపోయినట్టే. వీటిని ఒక గాలి చొరబడని కంటైనర్ లో పెట్టుకుని ఫ్రిజ్ లో నిల్వ చేసుకోవచ్చు.

# క్యాబేజీ తింటే బరువు తగ్గుతారా? ఏ వేళలో తింటే మంచిది?



క్యాబేజీ అంటే చాలా మందికి నచ్చదు. కారణం దాని నుంచి వచ్చే పచ్చి వాసన. కానీ ఇది తినడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, కాంపౌండ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి క్యాన్సర్ కారకాలని నిరోధించి శుభ్రపరుస్తాయి. బరువు తగ్గడానికి సహాయం చేస్తుంది. జీర్ణవ్యవస్థకి సరిగా ఉండేలా చేస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీరం కొలెస్ట్రాల్ స్థాయిలని తగ్గిస్తుంది.

బరువు తగ్గడంలో క్యాబేజీ ఎలా పని చేస్తుంది?

ఇందులో ఫైబర్, వాటర్ కంటెంట్ సమృద్ధిగా ఉంటుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. పొట్ట(గట్)ను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీవక్రియని మెరుగుపరిచి టాక్సిన్స్ ని బయటకి పంపేందుకు సహకరిస్తుంది. దీన్ని పులియబెట్టి తీసుకుంటే ప్రోబయోటిక్స్ ని పెంచుతుంది. ఇది గట్ ఆరోగ్యానికి మంచిది. ఒక కప్పు క్యాబేజీ తీసుకుంటే 33 కేలరీలు అందుతాయి. కొవ్వు అసలు ఉండదు. ఫైబర్ ఎక్కువగా ఉండటం పొట్ట ఎక్కువ సేపు నిండుగా ఉన్న అనుభూతి కలిగిస్తుంది. కొవ్వును రక్తంలో శోషించకుండా బయటకి తీస్తుంది. క్యాబేజీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. క్యాన్సర్ కణాల పురోగతిని నిరోధిస్తుంది.

ఎర్ర క్యాబేజీలోని యాంటీ ఆక్సిడెంట్లు ఆంథోసైనిన్లు ఏర్పడటాన్ని నెమ్మదిస్తాయి. ఇప్పటికే శరీరంలో ఉన్న క్యాన్సర్ కణాలని కూడా చంపుతుంది. క్యాబేజీలో ఉండే గ్లుటామైన్ అనే అమైనో యాసిడ్ బలమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ ఏంజెట్ గా పనిచేస్తుంది. విటమిన్ కె ఉండటం వల్ల మెదడు ఆరోగ్యానికి మంచిది. క్యాబేజీలో దాదాపు 20 రకాల ఫ్లేవనాయిడ్లు, 15 ఫినాల్స్ ఉన్నాయని పరిశోధకులు వెల్లడించారు. ఇది కార్డియో వాస్కులర్ ప్రమాదాలని తగ్గిస్తుంది. కాల్షియం, పొటాషియం రక్తపోటుని నియంత్రించడంలో సహాయపడతాయి.

ఈ ముప్పు కూడా ఉంటుంది జాగ్రత్త

క్యాబేజీ చల్లని వాతావరణంలో పెరుగుతుంది. సహజంగా పోషకాలని కోరుకునే మొక్క. బ్యాక్టీరియా, శిలీంధ్రాలు,ఇతర పరాన్నజీవులు ద్వారా సంక్రమణకి గురవుతుంది. అందుకే దీన్ని తీసుకునే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఆయుర్వేదం ప్రకారం క్యాబేజీ తీసుకోవడం వాత, పిత్త, కఫాల్లో మా-ర్పులు తీసుకొస్తుంది. క్యాబేజీ చల్లని వాతావరణంలో పెరగడం వల్ల వాతాన్ని పెంచుతుంది. వాత తీవ్రతని తగ్గించడానికి ఆకుకూరలు మెత్తగా కోసి అందులో వేసుకుని తినొచ్చు. సుగంధ ద్రవ్యాలు, నూనెతో బాగా ఉడికించుకుని తీసుకోవచ్చు. శీతాకాలం, వసంతకాలంలో ఇది పిత్త, కఫ దోషాలని పెంచుతుంది. వాత సమస్య ఉన్న వాళ్ళు దీన్ని తింటే జీర్ణం కావడం కష్టం. వెనిగర్ తో పులియబెట్టి తీసుకుంటే మంచిది. థైరాయిడ్ హార్మోన్ల పనితీరుకి అంతరాయం కలిగిస్తుంది. హైపోథైరాయిడిజం ఉన్న వారు అసలు తినకపోవడమే మంచిది.

ఆరోగ్య ప్రయోజనాలు పొందటం కోసం క్యాబేజీ తక్కువగా తీసుకోవాలి. ఆకుకూరలు తినడం వల్ల పొట్ట ఉబ్బరం, పొత్తి కడుపు అసౌకర్యంగా ఉంటుంది. మితంగా తీసుకోవడం వల్ల వాతం పెరగకుండా ఉంటుంది. పిత్త సీజన్(సెప్టెంబర్-అక్టోబర్), కఫ సీజన్(మార్చి-ఏపిల్). ఈ సమయంలో పచ్చి క్యాబేజీ తీసుకోకుండా వండిన దాన్ని మాత్రమే తినాలి.

# వేసవిలో తియ్యటి పండ్లతో టేస్టీ ఐస్ క్రీములు ఇంట్లోనే చేసేయండిలా

వెనిల్లా, చాకొలెట్, బట్టర్ స్కాచ్... ఇలా రకరకాల ఐస్ క్రీములు బయట దొరుకుతాయి కదా, ఎప్పుడూ వాటినే తింటే బోరింగ్. ఇంట్లోనే తాజా పండ్లు ఐస్ క్రీములు తయారుచేసుకోండి. ఆరోగ్యకరం కూడా. మామిడి, కివీ, పుచ్చకాయలతో మూడు రకాల ఐస్ క్రీములు తయారు చేసుకోవచ్చు.

మ్యాంగో ఐస్ క్రీమ్
కావాల్సిన పదార్థాలు
కొబ్బరిపాలు - అరలీటరు
మామిడి పండు - ఒకటి
వెనిల్లా ఎసెన్స్ - ఒక స్పూను
మాపుల్ సిరప్ - అరకప్పు

తయారీ ఇలా
మామిడి పండ్లు గుజ్జును మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. దాన్ని తీసి ఒక గిన్నెలో వేయాలి. కొబ్బరిపాలు, వెనిల్లా ఎసెన్స్ వేసి బ్లెండర్లో బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మామిడి పండ్లు గుజ్జున గిన్నెలో వేసి బాగా గిలక్కొట్టాలి. మాపుల్ సిరప్‌ను కూడా మామిడి గుజ్జులో వేసి బాగా కలపాలి. ఐస్ క్రీమ్ మౌల్డ్ లో వీటిని వేయాలి. నాలుగ్గంటల పాటూ ఫ్రీజర్లో ఉంచితే మ్యాంగ్ ఐస్ క్రీమ్ రెడీ అయిపోతుంది.

..............................................

వాటర్ మెలన్ ఐస్ క్రీము
కావాల్సిన పదార్థాలు
పుచ్చకాయ - అర ముక్క
నిమ్మరసం - రెండు స్పూన్లు
చక్కెర - రుచికి సరిపడా

తయారీ ఇలా
పుచ్చకాయ గింజలను తీసి ముక్కలుగా చేసుకోవాలి. బ్లెండర్లో వేసి గుజ్జులా చేసుకోవాలి. ఆ గుజ్జును ఒక గిన్నెలో వేయాలి. ఆ గిన్నెలో చక్కెర పొడి, నిమ్మరసం కూడా వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ఐస్ క్రీమ్ మౌల్డ్‌లో వేసి ఫ్రీజర్లో పెట్టాలి. నాలుగ్గంటల తరువాత తీసి చూస్తే ఐస్ క్రీమ్ రెడీ.

..................
కివీ ఐస్ క్రీమ్
కావాల్సిన పదార్థాలు
కివీ పండ్లు -నాలుగు
చక్కెర - పావు కప్పు
క్రీమ్ - మూడు కప్పులు
వెనిల్లా ఎసెన్స్ - అర స్పూను

తయారీ ఇలా
కివీ పండ్ల బయటి పొరను తీసేసి చిన్న ముక్కలుగా కోసుకోవాలి. వాటిని మిక్సీలో వేసి మెత్తటి పేస్టులా చేసుకోవాలి. ఒక గిన్నెలో చక్కెర, క్రీమ్, వెనిల్లా ఎసెన్స్ వేసి బాగా కలపాలి. హ్యాండ్ బ్లెండర్ తో బాగా విస్క్ చేయాలి. ఇప్పుడు దానిలో ముందుగు చేసి పెట్టుకున్న పేస్టును కలపాలి. బాగా కలిపాక ఒక ట్రేలో వేయాలి. ఆ ట్రేను ఫ్రీజర్లో ఏడు నుంచి ఎనిమిది గంటల పాటూ ఉంచితే కివీ ఐస్ క్రీమ్ రెడీ అయినట్టే.



# పొట్ట క్లీన్ అవ్వాలా? ఇవిగో చిట్కాలు

ఇది చిన్న, పెద్ద ప్రేగులను శుభ్రపరిచే పాత టెక్నిక్. దీన్ని ఖాళీ పొట్టతో ఉదయానే చేయాలి. ఇందుకోసం పది గ్లాసుల గోరువెచ్చని నీటిలో చిటికెడు ఉప్పు కలుపుకుని తాగేయాలి. ఈ నీటిని తీసుకునేటప్పుడు లోతైన శ్వాస తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ నీరు తాగాక సింపుల్‌గా ఉండే యోగసనాలు వేయాలి. ఇలా శారీరక శ్రమ చేయడం వల్ల పేగుల్లో కదలిక ఉంటుంది. పేగుల మూలల్లో ఉన్న వ్యర్థాలు కూడా మలం ద్వారా బయటికి పోతాయి.

**పీచు ఆహారం**

ఆహారంలో పీచు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం. మసాలాలు, నూనెలు దట్టించిన ఆహారాన్ని రోజూ తినడం వల్ల పేగుల్లో వ్యర్థాలు చేరుతాయి. పీచు నిండిన కూరగాయలను ఉడికించి తినాలి. అలాగే పండ్లను అధికంగా తీసుకోవాలి. ఇవి కొన్నిరోజుల పాటూ తీసుకోవడం వల్ల పేగులు శుభ్రపడతాయి. ఆ సమయంలో మాంసం, తీపి, కారం, మసాలాలు వేసిన పదార్థాలు తినకూడదు.

**హైడ్రేషన్‌జి**

వ్యాధులను నయం చేయడానికి నీరు చాలా అవసరం. కాబట్టి దానికి ప్రాధాన్యత ఇవ్వాలి. మీరు తినడానికి 30 నిమిషాల ముందు, భోజనానికి ఒక గంట తర్వాత ఒక గ్లాసు నీరు త్రాగాలి. అలా చేయడం వల్ల పేగు సరైన పనితీరు మెరుగుపడుతుంది. పేగులను డిటాక్స్ చేయాలంటే మజ్జిగ, నిమ్మరసం తాగాలి. ఇది శరీరానికి కావల్సినంత శక్తిని అందిస్తుంది, అదే సమయంలో పెద్ద పేగులను కూడా శుభ్రపరుస్తుంది.

# రోగనిరోధక శక్తి పెంచుకోవాలంటే ఇవి తప్పనిసరిగా తీసుకోవాల్సిందే



వాతావరణం మారినప్పుడు కొంతమంది వ్యాధుల బారిన పడే అవకాశాలు పెరుగుతాయి. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారు ఈ సమయంలో త్వరగా ఇన్ఫెక్షన్ బారిన పడతారు. బయటి ఆహారం తినడం వల్ల త్వరగా అనారోగ్యానికి గురవుతారు. వైరల్ ఫీవర్, జలుబు, గొంతు నొప్పి, కడుపు ఇన్ఫెక్షన్, కఫం సమస్య మొదలవుతాయి. ఇంటి నివారణ చిట్కాలతో సింపుల్ గా వీటి నుంచి బయట పడొచ్చు. రోగనిరోధక శక్తిని పెంచుకునేందుకు ఈ మూలికలు చక్కగా పని చేస్తాయి.

అశ్వగంధ

వితనియా సోమ్నిఫెరా అని కూడా పిలుస్తారు. అశ్వగంధ ఆయుర్వేద వైద్యంలో ఉపయోగించే ఒక ప్రసిద్ధ మూలిక. ఇది తరచుగా అడాప్టోజెన్‌గా ఉపయోగించబడుతుంది. ఆరోగ్యాన్ని ఇచ్చే సహజ పదార్థం. వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల వచ్చే వ్యాధుల నుంచి రక్షించే యాంటీ వైరల్ గుణాలు ఇందులో పుష్కలంగా ఉన్నాయి. పౌడర్ రూపంలో తీసుకోవచ్చు. కొద్దిగా పంచదారతో పాటు పాలలో అశ్వగంధ పొడి కలుపుకుని తీసుకోవచ్చు. ఉత్తమ ప్రయోజనాలు పొందేందుకు ఈ పాలు రాత్రిపూట తీసుకుంటే మంచిది.

శొంఠి

ఎండిన అల్లం యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్స్ నుంచి మిమ్మల్ని రక్షించడానికి బాగా పని చేస్తుంది. శొంఠి పాలు తాగితే ఎంతటి జలుబు, దగ్గు, కడుపు ఉబ్బరం సమస్య అయినా చిటికెలో తగ్గిపోతుందని నిపుణులు సూచిస్తారు. ఇందులో విటమిన్ ఏ, సోడియం, ఐరన్, మెగ్నీషియం, ఫైబర్, కాల్షియం, జింక్ ఉన్నాయి. రోగనిరోధక వ్యవస్థని బలోపేతం చేస్తుంది. జింజె రోల్స్, షోగోల్స్ అనే సమ్మేళనాలు ఇందులో ఉన్నాయి. %ఎ%యాంటీ మైక్రోబయల్ లక్షణాలని కలిగి ఉంటుంది. వైరస్ లతో పోరాడుతుంది.

అర్జున్ బార్క్

అర్జున్ బెరడుని టెర్మినలియా అర్జున అని కూడా పిలుస్తారు. ఇది ఆయుర్వేద వైద్యంలో ఉపయోగించే అద్భుతమైన మూలిక. అర్జున్ చెట్టు బెరడు శతాబ్దాలుగా ఔషధాల్లో ఉపయోగిస్తున్నారు. ఇందులో కాల్షియం, మెగ్నీషియం, కాపర్, జింక్, పొటాషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉన్నాయి. ఇవన్నీ రోగనిరోధక శక్తిని పెంచడంలో దోహదపడతాయి. దీన్ని తీసుకుంటే జలుబు, జ్వరం, ఒళ్ళు నొప్పులు వంటి వైరల్ ఇన్ఫెక్షన్స్ లక్షణాలను తగ్గిసా-యి.


పసుపుజి

ఎన్నో ఏళ్ల నుంచి పసుపుని ఔషధాల్లో ఉపయోగిస్తున్నారు. భారతీయులు వంటల్లో తప్పనిసరిగా వేసుకుంటారు. పసుపులో కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంది. రోగనిరోధక వ్యవస్థని బాలహీనపర్చే కొన్ని రకాల బ్యాక్టీరియా, వైరస్లతో పోరాడుతోంది. వేడి పాలతో కలిపి పసుపుని తీసుకుంటే జలుబు, గొంతు నొప్పి తగ్గిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

ఈ వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచుకునేందుకు ప్రయత్నించాలి. శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడం కోసం ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. పుచ్చకాయ, కొబ్బరి నీళ్ళు, చెరుకు రసం వంటి వాటిని తీసుకుంటూ మిమ్మల్ని మీరు హైడ్రేట్ గా ఉంచుకోవాలి.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిసన్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోషన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com